క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



కొత్తకోట రూరల్: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని పట్టణ, మండలంలోని కిరాణం, రైస్‌మిల్లు, ఆర్యవైశ్య అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో విశ్వనాథం వెంకటరమణశెట్టి, భీమా భాస్కర్, చవ్వ శ్రీను, కవిందర్‌రెడ్డి, గుంత రమణ, బచ్చు వెంకటరమణ, విష్ణుమూర్తి, రజినికాంత్, కె.శివ తదితరులు ఉన్నారు.

అమరచింత టూ శబరిమల..



అమరచింత: పట్టణానికి చెందిన అయ్యప్ప మాలధారుడు లడ్డు సత్యనారాయణ శుక్రవారం అమరచింత నుంచి శబరిమలకు బైక్‌పై బయలుదేరినట్లు గురుస్వామి మాకం నర్సింహులు తెలిపారు. కొన్నేళ్లుగా లడ్డు సత్యనారాయణ అయ్యప్పదీక్ష చేపట్టి స్వామి దర్శనం కోసం శబరిమలకు మోటార్ బైక్‌పై వెళ్తున్నాడని తెలిపారు. ఈసారి అయ్యప్ప దర్శనం కోసం తనతో పాటు మరో నలుగురు సివిల్ స్వాములు సైతం బైక్‌పై శబరిమల యాత్రకు బయలు దేరారని పేర్కొన్నారు.

దివ్యాంగుడికి త్రిచక్ర వాహనం అందజేత



వనపర్తి టౌన్: ఎన్నికల సమయంలో పి.మన్యంకు ఇచ్చిన హామీ మేరకు పదో వార్డు కౌన్సిలర్ జయసుధ సొంత డబ్బుతో త్రిచక్ర వాహనాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా పి.మన్యం కు చెందిన మూడు చక్రాల బండి చెడిపోయిందని, కొత్తది ఇప్పించమని కౌన్సిలర్ జయసుధను కోరగా.. ఇచ్చిన హామీ మేరకు త్రిచక్ర బండిని కొనిచ్చినట్లు కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వమైన, కాంగ్రెస్ పార్టీలో పని చేసే కార్యకర్తలు, నాయకులు మాట ఇస్తే తప్పరని మరోసారి జయసుధ నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయచందర్, నాయకులు మధుసూదన్‌గౌడ్, నాగేష్, ఉమేష్, ఖదీర్, రమేష్, విజయ్ తదితరలు పాల్గొన్నారు.

'సింగోటం ఉత్సవాలపై సమీక్ష'

కొల్లాపూర్ రూరల్: పట్టణంలోని సింగోటం లక్ష్మీనరసింహ్మా స్వామి బ్రహోత్సవాల నిర్వహణపై శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లపై నామమాత్రంగా చర్చించి ముగించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు సాయికృష్ణగౌడ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు దేవాలయానికి వస్తున్న ఆదాయంపై సమీక్షించకపోవడం సరికాదన్నారు. దేవాలయం అభివృద్ధి గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఆలయ అభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధిలేదన్నారు. ఆలయానికి ఎంత ఆదాయం వస్తుందో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వేణు, రంగస్వామి ఉన్నారు.

కౌండిన్య దళం కార్యవర్గం ఏర్పాటు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో కౌండిన్య దళం కమిటీ సమావేశానని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అధ్యక్షుడిగా టి ఉదయ్‌గౌడ్, గౌరవాధ్యక్షుడిగా ప్రసాద్‌గౌడ్, సాయికుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, బిచ్చన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భరత్‌గౌడ్, కోశాధికారిగా రవీందర్‌గౌడ్, కార్యదర్శులుగా సురేందర్‌గౌడ్, మాసయ్య గౌడ్, సత్యం గౌడ్, రాజగౌడ్, శివగౌడ్‌లను ఎన్నుకున్నారు.

అదనపు బస్సు ప్రారంభం

కోడేరు: మండల కేంద్రంలో వనపర్తి నుంచి వయా రేముద్దుల మీదుగా కోడేరు వెళ్లే అదనపు బస్సును శుక్రవారం మండల కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖరీం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు కృషితో బస్సు ఏర్పాటు చేశారని దీంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. సింగాయిపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్, ఆది కొమ్ము దానయ్య, రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు రాజు, శరత్, బాబు, బాలరాజుయాదవ్, సురేష్, జగన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా పాలశీతలీకరణ కేంద్రం

- తూంకుంటలో రూ.25లక్షలతో నిర్మాణం
- నిర్లక్ష్యంగా వదిలేసిన వైనం
- నిరాశలో రైతులు, నిరుద్యోగులు

వీపనగండ్ల: గ్రామీణ రైతులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్న ఉద్దేశంతో రూ.లక్షలు ఖర్చు చేసి తూంకుంటలో నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రం నిర్వాహణ లోపంతో శిథిలావస్థకు చేరుకుంటుంది. పాలశీతలీకరణ కేంద్రాన్ని పునరుద్ధరించాలని రైతులు ఉన్నతాధికారులకు ఎన్నోమార్లు విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవసరైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రూ.25 లక్షలు వెచ్చించి..

మండలంలోని తూంకుంటలో ఫిబ్రవరి 19, 2019 సంవత్సరంలో ఆనాటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కలెక్టర్ శ్వేతామహంతి మండల సమాఖ్య ద్వారా రూ.25 లక్షలు ఖర్చు చేసి ఆర్భాటంగా పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభమైన కొన్నాళ్లు కేంద్రాన్ని నిర్వహించిన అధికారులు ఆ తరువాత వదిలేశారు. దీంతో తూకుంటతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భావించినా నిరాశే మిగిలింది.

నిరుపయోగంగా పరికరాలు

గ్రామ మహిళా సంఘానికి శీతలీకరణ బాధ్యతలు అప్పగించిన అధికారులు రూ.3 లక్షలు ఖర్చు చేసి జనరేటర్, పాల నాణ్యతను గుర్తించేందుకు అవసరమైన పరికరాలు, పాల నిల్వ కోసం భారీ పరిమాణంతో కూడిన ఫ్రీజర్‌ను కొనుగోలు చేశారు. పరికరాల కొనుగోలుతో పాటు పాల ఉత్పత్తిదారులు, రైతులను సమీకరించి ఆర్భాటంగా ప్రారంభించి సంగినేనిపల్లి, వీపనగండ్ల, కొండూరు, సంపత్‌రావుపల్లి, బొల్లారం తదితర గ్రామాల రైతుల నుంచి పాలను సేకరించి రైతులకు నిరుద్యోగులకు మేలు జరిగేలా చూస్తామని చెప్పారు. కానీ ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడం స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో శీతలీకరణ కేంద్రం శిథిల కేంద్రంగా మారింది.



కేంద్రంలోని పరికరాలను పరిశీలిస్తున్న ఆనాటి కలెక్టర్ శ్వేతా మహంతి (ఫైల్)

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

మండల మహిళా సమాఖ్య ద్వారా రైతులకు మేలు జరగాలన్న సదుద్దేశంతో ఆనాటి అధికారులు పాలశీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. శీతలీకరణ కేంద్రంలో ఉన్న పరికరాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాం. కేంద్రం వినియోగంలోకి వస్తే రైతులకు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

– బిచ్చన్న, ఏపీఎం వీపనగండ్ల

పునఃప్రారంభిస్తే మేలు



పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తే రైతులు, నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుంది. పాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రైతులకు స్వల్పకాలిక రుణాలు ఇచ్చి ఆదుకోవాలి. సమైక్య నిధులను వృథా చేయడం వల్ల మహిళా సంఘానికి నష్టం వాటిల్లుతుంది. అధికారులు స్పందించి కేంద్రాన్ని తెరిపించాలి.

– అల్పూరు వెంకటేశ్వర్‌రెడ్డి, వీపనగండ్ల

ప్రారంభంలో లాభాలు



తమ గ్రామంలో ప్రారంభించిన పాలశీతలీకరణ కేంద్రం వల్ల రైతులకు, నిరుద్యోగులకు ప్రారంభ సమయంలో కొంత మేర లాభాలు లభించాయి. చుట్టు పక్కల గ్రామాల రైతులకు మేలు జరుగుతుందని భావించినా అధికారుల నిర్లక్ష్య ధోరణితో కొనుగోలు చేసిన రూ.లక్షల పరికరాలు పాడవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

– అంజనేయులు, తూంకుంట

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని వినతి



కొత్తకోట రూరల్: మండలంలోని అప్పరాల, రామకృష్ణాపురం, పామాపురం గ్రామాల మీదుగా నడుస్తున్న ఆర్టీసీ బస్సును కొంత కాలంగా అధికారులు రద్దు చేశారు. రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు గతంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. గతంలో మాదిరిగానే మళ్లీ బస్సును పునరుద్ధరించాలని శుక్రవారం ఆయా గ్రామాల పెద్దలు వనపర్తి డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత విద్య కోసం కొత్తకోట, వనపర్తి, మహబూబ్‌నగర్‌తో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని డీఎంకు వివరించారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో కొందరు విద్యార్థినులు చదువుకు దూరమవుతున్నారని, ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్టీసీ బస్సును నడపాలని విజ్ఞప్తి చేశారు. డీఎంను కలిసిన వారిలో చర్లపల్లి సర్పంచ్ శేఖర్‌రెడ్డి, అప్పరాల మాజీ సర్పంచ్ మాసన్న, శివరాములు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప నామస్మరణ మోక్షానికి మార్గం

ఆత్మకూర్: జ్యోతిస్వరూపుడైన అయ్యప్ప నామస్మరణ మోక్షదాయకమని గురుస్వాములు శ్రీనివాస్, అనిల్, కూరగాయల రఘు అన్నారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప క్షేత్రంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, చైర్‌పర్సన్ గాయత్రి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం, దీక్షా పరులకు బిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేష్, విండో అధ్యక్షులు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, గాడి లక్ష్మీనారాయణ, గురుస్వాములు జిన్నారం శ్రీను, బాలు, తోట రవి, గాడి లక్ష్మణ్, పురుషోత్తం, దివాకర్, చందుగౌడ్, నరేష్, హర్షగౌడ్, బాలరాజు, దీక్షాపరులు పాల్గొన్నారు.



చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న భక్తులు

వైద్య వృత్తిని వ్యాపారంగా చూడొద్దు

వనపర్తి టౌన్: వైద్య వృత్తిని వ్యాపార కోణంలో చూడొద్దని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్‌లో ఆర్‌ఎంపీ, పీఎంపీల విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ.. ఆర్‌ఎంపీ, పీఎంపీ, వైద్యులందరూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వైద్యం అందించాలని కోరారు. ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే మాటిచ్చారు. వైద్యులు దేవుళ్లతో సమానమని, చెడ్డ దారిని ఎంచుకోవద్దని సూచించారు. ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థి దశ నుంచే సత్ప్రవర్తన అవసరం



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న సభ్యులు

కొత్తకోట: పట్టణ కేంద్రంలో 'సన్ రైజర్స్' అసోసియేషన్ వాకింగ్ టీంను ప్రారంభించి శుక్రవారం నాటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పట్టణ సమీపంలో గల ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ నుంచే సత్ప్రవర్తన కలిగి ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని వివరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు న్యాయవాది రాములు యాదవ్, జనరల్ సెక్రెటరీ వెంకటయ్య, కోశాధికారి సూర చంద్రశేఖర్, నరేందర్‌సాగర్, సాయిలుయాదవ్, పెంటన్నయాదవ్, శ్రీనివాసులు, వినోద్‌సాగర్, శంకర్‌యాదవ్, మురళి, నరేష్‌కుమార్, తిరుపతయ్య, రాములు, రాజు, కిషోర్‌కుమార్ ఉన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు



రక్తదానం చేస్తున్న క్రీడాకారులు

వనపర్తి టౌన్: గోపాల్‌పేట జెడ్పీ హై స్కూల్‌లో విధులు నిర్వర్తిస్తున్న జిల్లెల సురేందర్‌రెడ్డి జన్మదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో ఆయన శిష్యులు, విద్యార్థులు, స్నేహితులు నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తందానం చేసి అభిమానం చాటుకున్నారు. వనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతో మంది నిరుపేద విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్ది బంగారు భవిష్యత్‌ను అందించారని కొనియాడారు. 40 మంది క్రీడాకారులు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ సుధీర్‌కుమార్‌రెడ్డి, పీఈటీ మురళీ, కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాస్‌గౌడ్, వంశీధర్‌రెడ్డి, స్నేహితులు రవి, వెంకట్, చింటూ, క్రీడాకారులు రాజశేఖర్, పాండు, వెంకటస్వామి, ప్రశాంత్, స్వామి, నవీన్, ఆదిత్య, యువరాజ్, మహేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో రామయ్య అక్షింతలకు పూజలు



ఆత్మకూర్: అయోధ్యలో నూతన రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అక్షింతలను స్థానిక అయ్యప్ప క్షేత్రంలో, శ్రీబాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22వ తేదీన ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రామమందిర ట్రస్ట్ పంపిన అక్షింతలు ఆత్మకూర్‌లో ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో అశ్విన్‌కుమార్, తమ్మలి విజయ్, మాస్టర్ బాలు, మ్యాడం శ్రీను, నర్సింహారెడ్డి, కొండాపురం రాము, తోట రవి, లింగన్న, బాలకృష్ణ, దివాకర్, జిందె శ్రీను, బాలు, గాడిశేషు, రఘుయాదవ్ తదితరులు ఉన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని పాలెం, కనిమెట్ట గ్రామాలకు అయోధ్య రాముడి పూజిత అక్షింతల కళశాలలో శుక్రవారం చేరాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు చేసి గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మోహన్‌కుమార్, మాజీ సర్పంచ్ బాలరాజు, నాగిరెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలి

పాన్‌గల్: ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పక వచ్చేలా బోధన సాగించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు రెండో రోజు కొనసాగిన కాంప్లెక్స్ సమావేశంలో వారు మాట్లాడారు. తొలిమెట్టు కార్యక్రమంలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనలో అమలు చేయాల్సిన అంశాలు, పాటించాల్సిన నియమాలను వివరించారు. దీంతో పాటు ప్రతి విద్యార్థితో వర్క్ షీట్లను ప్రాక్టీస్ చేయిస్తూ కనీస సామర్థ్యాలు సాధించేలా చూడాలని సూచించారు. తెలుగు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టుల వారిగా ఆర్పీలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఆర్పీలు బండి శ్రీను, రాఘవేంద్ర, సురేందర్‌రెడ్డి, సీఆర్పీలు గోవింద్, భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు

ఉద్యమకారులకు గుర్తింపు లభించడంపై హర్షం

కొత్తకోట రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏళ్లుగా ఉద్యమాలు చేసి పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపినా బెదరకుండా పోరాడిన ఉద్యమకారులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని వాపోయారు. అసలైన ఉద్యమకారులను ప్రస్తుత ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేస్తామని ప్రకటించడంతో పాటు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు శుక్రవారం దరఖాస్తులు చేసుకున్నారు. అందుకు సంబంధించిన జిరాక్స్ పత్రాలను ఇచ్చామని, ఉద్యమకారులను గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గండు రవీందర్‌గౌడ్, సుక్క భాస్కర్, గుంత శివ, తూం అమరేందర్‌రెడ్డి, స్టార్ బాలస్వామి, రాజారాంయాదవ్, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.



దరఖాస్తు చేసుకుంటున్న ఉద్యమకారులు

చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కొల్లాపూర్ రూరల్: చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లా వైద్య అధికారి సుధాకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమరగిరి చెంచు గూడెంలో పెంట్లవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. అమరగిరి, చెంచుగూడెం, పెంటలలో ఉన్న చెంచులకు ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం శిబిరంలో 46 మందికి బీపీ, పలు రక్త పరీక్షలు చేశామన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, డీపీఓ రేణయ్య, అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, రామ్మోహన్ పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

పెబ్బేరు రూరల్: ఉమ్మడి పెబ్బేరు మండల బ్రాహ్మణ పరిషత్ కమిటీ కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని సాయిబాబా ఆలయంలో జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జోషి గోపిస్వామి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీదివేముల గురురాజాచార్యులు, ప్రధాన కార్యదర్శి గోవర్థం కృష్ణప్రసాద్, గోవర్థం కృష్ణప్రసాద్, కోశాధికారిగా నాయకంటి వెంకటేశ్వరశర్మతో పాటు కార్యవర్గ సభ్యులను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర బ్రాహ్మణ సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా జిల్లా సంఘ సభ్యులు కృషి చేస్తారని తెలిపారు. కొన్ని గ్రామాల్లో నేటికీ బ్రాహ్మణులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లా సాయికుమార్‌శర్మ, జిల్లా సమన్వయకర్త భక్షి శ్రీధర్‌రావు, ఎత్తం సుధాకర్ శర్మ, వీరికంటి అశోక్‌శర్మ, కిట్టుస్వామి, మారుతి కులకర్ణి, చైతన్యచార్యులు, విజయకుమార్, సురేష్, భవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో మండల బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మదనాపురం గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ ఆలయాల్లో నిత్య పూజలు నిర్వహిస్తున్న పూజారులకు నెలనెలా వేతనాలు అందేవిధంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నాయకులు గుండాచార్యులు, వెంకట్‌నర్సింహారావు, ప్రభాకర్‌రావు, అశోక్‌కుమార్, వెంకట్‌జ్యోషి, మస్తిపురం రాజు, వాసు, రాఘవేందర్, వేదనాథ్, శంతన్, శ్రీపాదస్వామి ఉన్నారు.



పెబ్బేరులో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

ప్రతి కుటుంబానికి 'ప్రజాపాలన' దరఖాస్తు



నాగరాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్



వెంగళాయిపల్లిలో..



ప్రియదర్శిని నందిమళ్ల ఎక్స్‌రోడ్‌లో..

అమరచింత: మండలంలోని ప్రియదర్శిని నందిమళ్ల ఎక్స్‌రోడ్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ స్వరణ్‌సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ప్రియదర్శిని నందిమళ్ల ఎక్స్‌రోడ్‌లో 115 దరఖాస్తులతో పాటు రేషన్ కార్డు కోసం 45 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరసింహులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క కుటుంబానికి ఆరు గ్యారంటీలను అందించడానికి ప్రజాపాలన కార్యక్రమం ప్రవేశ పెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్‌చైర్మన్ జీఎస్ గోపి తెలిపారు. పట్టణంలోని 213 దరఖాస్తులు వచ్చినట్లు స్పెషల్ ఆఫీసర్ నారాయణ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు

వనపర్తి టౌన్: మరోసారి ప్రజలను మోసం చేసే విధంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం 30, 13 వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే దరఖాస్తు పూర్తి చేస్తుండడంతో లబ్ధిదారులకు 6 గ్యారంటీలు వర్తిస్తాయా? లేక అందులో ఒక దానినే అమలు చేస్తారా అని అధికారులు స్పష్టం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్, వార్డు ఆఫీసర్ కృష్ణవేణి, ఆర్పీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వెంగళాయిపల్లిలో 302, మాధరావుపల్లిలో 285, కిష్టాపూర్‌తండా 140, కొత్తపేట 288, మంగళ్లపల్లిలో 198 దరఖాస్తులు కలిపి మొత్తం 1,213 దరఖాస్తులు, ఇతర దరఖాస్తులు 190 వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రహెమాన్, తహసీల్దార్ రాంబాయి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, సునీత, హేమాలమ్మ, రమేష్, అంజి, ఎంపీటీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని అప్పాయిపల్లి, పెద్దగుడెంతండా, అంకూర్‌లో 1,033 దరఖాస్తులు, పెబ్బేరు మండలంలోని గుమ్మడం తండా, తిప్పాయిపల్లి, బునాదిపురంలో 551 దరఖాస్తులు, శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములలో 655 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు ప్రవీణ్‌కుమార్, ప్రసన్నకుమారి, సుదర్శన్, తహసీల్దార్లు మురళీగౌడ్, లక్ష్మి, యాదగిరి, జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

పెబ్బేరు రూరల్: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ ఎక్స్ ఎస్ఐ అంజద్ అన్నారు. ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశాల మేరకు శుక్రవారం వనపర్తి మండలంలో ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ ఎక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మీద ఉక్కుపాదం మోపుతామని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించి, నిందితులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టీ కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదని, చిన్నారులను వారి నివాస ప్రాంతంలోనే ఉన్న పాఠశాలలకు పంపాలని సూచించారు. నాచనల్లి గ్రామ సమీపంలో పెబ్బేరు రోడ్డుపై ఒక హార్వెస్టర్ క్లీనర్‌గా 15 ఏళ్ల బాలకార్మికుడు పనిచేస్తుండగా.. ఆ కార్మికుడిని ఇన్స్‌పెక్షన్ రిపోర్టు (ఐఆర్) విధించి (సీడబ్ల్యూసీ) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరు పరిచారు. సమాజంలో బాల కార్మిక వ్యవస్థ ఒక వ్యాధి లాగా మారిందని, అది ఎంతోమంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల చిన్నారులు వెట్టి చాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమెన్ హెచ్‌సీ సుగుణ, పోలీసులు ఆంజనేయులు, వెంకటస్వామి, నరసింహులు పాల్గొన్నారు.



నాచహళ్లి వద్ద బాలకార్మికుడిని చేరదీస్తున్న పోలీసులు